ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు

స్థానిక జెడ్‌పి కార్యాలయం మెయిన్ గేట్ వద్ద రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్‌ను జెడ్‌పి చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఏలూరు ఎంఎల్‌ఎ ఆళ్ల నాని కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతు చేపల వినియోగాన్ని ఆహార అలవాట్లలో ప్రోత్సహించి, మత్స్య ఉత్పత్తుల్లో ఎక్కువ భాగాన్ని స్థానిక వినియోగంగా పెంచే విధంగా ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్‌లను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యరంగంపై ఆధారపడిన లక్షల కుటుంబాలను ఆదుకునే దిశగా ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. వేసవిలో చేపల వేటకు వెళ్లలేని పరిస్థితుల్లో మత్స్యకారుల జీవనాధారం కోసం రూ.పదివేలు చొప్పున మత్స్యకార భరోసా కింద ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు.

విద్యార్థుల అగచాట్లు..!

వసతి, విద్యాదీవెనకు విద్యార్థి, తల్లి ఉమ్మడి బ్యాంకు ఖాతా నిబంధన

నాలుగున్నరేళ్లు గడిచాక ప్రభుత్వం కొత్త మెలిక పెట్టడంపై విమర్శలు

కాలేజీలకు వెళ్లడం మాని బ్యాంకుల చుట్టూ విద్యార్థుల ప్రదక్షిణలు

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 65,547 మంది విద్యార్థుల అవస్థలు

విద్యార్థులంతా రావడంతో బ్యాంకు పాస్‌బుక్‌కు మూడు రోజులకుపైగా సమయం

దూర ప్రాంత విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రభుత్వం విద్యార్థులను ముప్పుతిప్పలు పెడుతోంది. వసతి, విద్యాదీవెన సొమ్ము జమపై కొత్త మెలిక పెట్టింది. ప్రభుత్వం ఇప్పటి వరకూ తల్లుల ఖాతాల్లో ఈ పథకం సొమ్మును జమ చేస్తోంది. ఇప్పుడు హఠాత్తుగా తల్లి, విద్యార్థి ఉమ్మడి ఖాతా ఉండాలనే నిబంధన విధించింది. ఈ నెల 28న వసతిదీవెన సొమ్ము జమ చేయాల్సి ఉండగా రెండు వారాల ముందు ఈ నిర్ణయం ప్రకటించి ఈ నెల 24వ తేదీకి ఉమ్మడి బ్యాంకు ఖాతా పాస్‌బుక్ జిరాక్స్ కాపీ సచివాలయాల్లో ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఒక్కసారిగా విద్యార్థులంతా చదువులు వదిలి సొంత గ్రామాలకు పరుగులు తీస్తున్నారు. దూరప్రాంత విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం. విద్యార్థులంతా ఒక్కసారిగా బ్యాంకులకు చేరడంతో ఏ బ్యాంకు చూసినా కిటకిటలాడుతోంది. ఉదయం వెళ్తే సాయంత్రానికి కూడా పని పూర్తవడం గగనంగా మారింది. ఒకేసారి విద్యార్థులు బ్యాంకు ఖాతాలు తెరవడంతో పాస్‌బుక్‌లు ఇచ్చేందుకు బ్యాంకులు మూడు రోజులకుపైగా సమయం తీసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఏలూరు జిల్లాలో వసతిదీవెన అందుకుంటున్న విద్యార్థులు 32,316 మంది ఉన్నారు. వీరికి ఈ ఏడాది తొలివిడత సొమ్మును ఏప్రిల్ 27వ తేదీన విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని విద్యార్థులకు రూ.30.96 కోట్లు సొమ్ము విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో 33,231 మంది విద్యార్థులకు వసతిదీవెన కింద రూ.31.69 కోట్లు జమ చేశారు. విద్యాదీవెన అందుకునే విద్యార్థులు రెండు జిల్లాల్లో 63,867 మంది ఉన్నారు. వీరంతా ఇప్పుడు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. అంటే నాలుగు నెలలు మాత్రమే ప్రస్తుత ప్రభుత్వ పాలనా కాలం ఉంది. ఎన్నికల తర్వాత ఏ ప్రభుత్వం ఏర్పడుతుందో ఇప్పుడేమీ చెప్పలేం. నాలుగు నెలల కాలానికి విద్యార్థులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులైతే ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడెక్కడో చదువుకుంటున్న విద్యార్థులు సైతం ఉమ్మడి బ్యాంకు ఖాతా తెరిచేందుకు సొంత గ్రామాలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. చదువులు అటకెక్కడంతోపాటు ఛార్జీల రూపంలో రూ.వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్తగా తెరిచే తల్లి, విద్యార్థి ఉమ్మడి బ్యాంకు ఖాతాకు ఎటిఎం కార్డుగాని, నెట్‌బ్యాంకింగ్ సౌకర్యం ఉండకూడదని ప్రభుత్వం నిబంధన పెట్టింది. సొమ్ము జమైన తర్వాత కూడా విద్యార్థులు వస్తే తప్ప బ్యాంకు ఖాతా నుంచి సొమ్ము తీసుకోలేని పరిస్థితి కొనసాగనుంది. ప్రభుత్వం తీసుకుంటున్న అర్థంపర్థం లేని నిర్ణయాలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. తొలుత డిగ్రీ, ఇంజినీరింగ్ వంటి విద్య అభ్యసిస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థుల నుంచి నాలుగో సంవత్సరానికి చేరిన విద్యార్థులంతా బ్యాంకు ఖాతా తెరవాలని తెలిపారు. దీంతో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఖాతాలు తెరిచిన తర్వాత ఇప్పుడు అవసరం లేదన్నట్లు మాట్లాడటంపై విద్యార్థుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందిపెట్టడం వెనుక ఓట్ల రాజకీయం ఉందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నెల 24వ తేదీకి ఖాతా తెరవలేకపోయిన విద్యార్థుల పరిస్థితి ఏమిటో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

సమస్యలు పరిష్కరించాలని

అంగన్‌వాడీల నిరసన దీక్షలు

ఏలూరులో..

ప్రజాశక్తి - యంత్రాంగం

అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా మంగళవారం ఒకరోజు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, వివిధ కార్మిక ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి.

ఏలూరు అర్బన్:అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణ కంటే అదనంగా రూ.వెయ్యి ఇస్తానని సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతూ మంగళవారం ఐసిడిఎస్ ఏలూరు ప్రాజెక్టు ఆఫీస్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేశించి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వి.సాయిబాబు మాట్లాడుతూ అంగనవాడీలు గ్రాడ్యుటీకి అర్హులని సుప్రీంకోర్టు చెప్పినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాన్ని అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రిటైర్మెంట్ అనంతరం వారి జీతంలో సగం పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. రూ.11,500 జీతం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అనర్హులను చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు ఇస్తున్న సంక్షేమ పథకాలన్నీ అంగన్‌డీలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్ పి.హైమావతి మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, వారిపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెల్లి రామకృష్ణ ప్రారంభించి మద్దతు తెలిపారు. సిఐటియు ఏలూరు నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు, పి.కిషోర్, అంగన్‌వాడీ జిల్లా ఆఫీస్ బేరర్స్ స్వప్న, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు రజని, దుర్గా భవాని నాయకత్వం వహించారు. సెక్టార్ లీడర్లు అరుణ్ కుమారి, ఎన్.వెంకటలక్ష్మి, లత పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం : అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.భారతి విమర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద పోలవరం, కొయ్యలగూడెం అంగన్‌వాడీలు, హెల్పర్లు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ పరిష్కరించలేదన్నారు. దశలవారీ ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపట్టినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే వచ్చేనెల ఎనిమిదో తేదీ నుంచి సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రాంబాబు, యూనియన్ నాయకులు పివిఎస్.కుమారి, నాగవేణి, ఎం.శివరత్నకుమారి, ఎ.జ్యోతి, పద్మజ, వెంకటలక్ష్మి, మాధవి, భాగ్యలక్ష్మి, సీత, సరస్వతి, నాగలక్ష్మి, మణి పాల్గొన్నారు.

చింతలపూడి :అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఆర్‌వివి.నారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ జెఎసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిఐటియు, ఎఐటియుసి నేతలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నత్తా వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, టి.మాణిక్యం, ఎన్.సరోజని, జి.సరళ, పి.ఫణివర్ధిని, కవిత, అరుణ, శాంతిశ్రీ, కుమారి, ఎఐటియుసి నాయకులు మరియమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం:అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ, పెన్షన్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీలు రిలేదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కెవి.రమణ మాట్లాడుతూ 48 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవలందిస్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కానీ వీరంతా అతి తక్కువ గౌరవవేతనాలతో వెట్టిచాకిరీ చేస్తున్నారన్నారు. కనీస వేతనాలు అమలుకావడం లేదని, పెరిగిన నిత్యావసరాల ధరలతో ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మినీఅంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. పనిభారం తగ్గించాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకుకు పెంచాలని, ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలన్నారు కోరారు. మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చిట్టిబొమ్మ కొండలరావు, కృపామణి, పుష్ప, రామలక్ష్మి, భూదేవి, నూర్జహాన్, నాగమణి, సుధ, కన్నమ్మ, మున్నీ పాల్గొన్నారు.

భీమడోలు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్ వాడీలు ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆర్.లింగరాజు, నారాపల్లి రమణారావు మాట్లాడారు. ప్రభుత్వం న్యాయ సమ్మతమైన అంగన్వాడీల సమస్య లను పరిష్కరించాలని కోరారు. అనంతరం ప్రాజెక్ట్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.రాజామణి, బి.సుబ్బలక్ష్మి, సుజాత, ప్రేమగిరిణి, చల్లా మణి, భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు మండలాలకు చెందిన అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కలిదిండి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కైకలూరు సిడిపిఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్షకు మండలంలోని అంగన్‌వాడీలు పెద్దఎత్తున తరలివెళ్లారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శేషు మహంకాళిరావు, ఎస్.కె.అలీబేగం, వెంకటలక్ష్మి, రమాదేవి తరలి వెళ్లినవారిలో ఉన్నారు.

నూజివీడు రూరల్ : అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నూజివీడులో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిఐటియు నేతలు హనుమన్న, జి.రాజు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజకుమారి, ఆదిలక్ష్మి, వసుంధర, విజయ, ప్రమీల, విజయశ్రీ, పుల్లమ్మ, కనకదుర్గ, మణి, జ్యోతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్‌కె.సుభాషిణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో పి.సూర్యారావు అధ్యక్షతన స్థానిక ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సుభాషిణి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షకు టిడిపి నాయకులు సత్యనారాయణ, రాజేష్, శ్యామ్‌సుందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మానుకొండ జీవరత్నం, మండల కార్యదర్శి అందుగుల ప్రభాకర్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జి.సూర్యకిరణ్, యూనియన్ నాయకులు విమల, లక్ష్మీదేవి, జి.సత్యవేణి, సునీత, శాంతి, జి.సుబ్బాయమ్మ, జి.విజయకుమారి పాల్గొన్నారు.

నూతన ప్లాంటేషన్లకు అనుమతులివ్వాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వన సంరక్షణ సమితుల నూతన ప్లాంటేషన్లకు అనుమతులివ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏలూరులోని అటవీశాఖ రేంజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ అటవీ శాఖల పరిధిలో ఉన్న ఫారెస్ట్ భూముల్లో పేదలు ఏళ్ల తరబడి సాగు చేస్తున్నారన్నారు. ఈ భూముల్లో వివిఎస్ఎస్ పేరుతో గ్రామంలో ఉన్న పేదలు మొక్కలు పెంచుతున్నారని, పేదలకు ఉపయోగపడేలా వన సంరక్షణ సమితులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. లింగపాలెం మండలంలోని తోలికలకోరాయుడుపాలెం, కలరాయనిగూడెం, బోగోలు, కళ్ళాంపాడు, దిబ్బగూడెంతో పాటు, ఉంగుటూరు, గొల్లగూడెం, ఎల్లమిల్లి, పెద్ద ఎల్లమిల్లి, ఎర్రమిల్లి, పెదవేగి, చింతలపూడి, ముసునూరు, చాట్రాయి తదితర మండలాల్లో వన సంరక్షణ సమితులు నడుపుతున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కటింగ్‌కు వచ్చిన ప్లాంటేషన్లను ప్రభుత్వం వెంటనే కటింగ్ ఆర్డర్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పేదలకు భూమి పంపిణీ చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పేదలు, దళితులు వివిఎస్ఎస్‌లో పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వివిఎస్ఎస్ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు దుబ్బుకు దాసు, జ్యోతి, బాబూరావు, వివిఎస్ఎస్ సభ్యులు సంతోషం, ప్రసాద్, నగేష్, వెంకటేష్, మరియమ్మ పాల్గొన్నారు.

జిల్లాకు వికసిత్ భారత్ ప్రత్యేక పర్యవేక్షకులు ఉమ

ఏలూరు:వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రత్యేక పర్యవేక్షకులుగా జిల్లాకు నియమితులైన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ఉమ నందూరి మంగళవారం ఏలూరు చేరుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆమెను శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.

గురుకుల పాఠశాల విద్యార్థి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

కమలేష్(ఫైల్‌ఫొటో)

పెదవేగి గురుకుల పాఠశాల విద్యార్థి అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకుని మృతిచెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, తోటి విద్యార్థులు, బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భీమడోలు మండలం అర్జావారిగూడేనికి చెందిన డి.కమలేష్(14), గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్నాడు. అతని తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు(తంబి), రూతు మనస్పర్థల కారణంగా ఏడేళ్ల క్రితం పెద్దల సమక్షంలో విడిపోయారు. రూతు చిన్న కుమారుణ్ని తీసుకుని చింతలపూడి వెళ్లిపోయింది. కమలేష్ తండ్రి వద్ద ఉంటూ గురుకుల విద్యాలయంలో చదువుతున్నాడు. ఈ తరుణంలో సోమవారం అర్ధరాత్రి వసతి గృహం పక్కనే ఆవరణలో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని కమలేష్ మృతిచెందాడు. గమనించిన తోటి విద్యార్థుల వార్డెన్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. పెదవేగి తహశీల్దారు నాగరాజు సమక్షంలో ఎస్ఐ ఎం.లక్ష్మణ్ పంచనామా నిర్వహించారు. అనంతరం కమలేష్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కమలేష్ మృతికి సంబందించి భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. జూలై నెలలో సెలవులకు ఇంటికెళ్లి తిరిగి వచ్చేటప్పుడు మద్యం సీసా తీసుకొచ్చాడని తెలిసిన ప్రిన్సిపల్, తండ్రిని పిలిపించి కమలేష్‌ను మందలించారు. ఈ ఘటనపై గతకొంతకాలంగా మనస్తాపానికి గురైఉంటాడని చెబుతున్నారు. అలాగే తల్లిదండ్రులు విడిపోవడం వల్ల కూడా అతను మనస్తాపానికి గురై ఉండి ఉండొచ్చుని మరో కారణంగా చెబుతున్నారు. ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలి, డిఇఒ శ్యామ్‌సుందర్, గురుకుల విద్యాలయాల కన్వీనర్ నోముల సంజీవరావు కమలేష్ మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విచారణలో పదో తరగతి పరీక్షలు దగ్గర వేడుతున్న తరుణంలో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేననే మానసిక ఆందోళనతో సతమతమవుతున్నట్లు తోటివిద్యార్థులు చెప్పారని ఆర్‌డిఒ తెలిపారు. విద్యార్థి మృతిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కుల గణన సర్వేపై పూర్తి అవగాహనుండాలి

జిల్లాలో 27 నుంచి సర్వే ప్రారంభం

అధికారులకు శిక్షణా తరగతుల్లో కలెక్టర్

ఏలూరు:కుల గణన సర్వే జిల్లాలో నూరుశాతం పూర్తి చేయాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కుల గణన ఆవశ్యకత, సలహా, సూచనల కోసం సమగ్ర, నిర్వహణపై జిల్లా, మండల స్థాయి కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతుల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడారు. జిల్లాలో ఈనెల 27వ తేదీ నుంచి కుల గణన సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే జిల్లా, మండలస్థాయి కమిటీలను నియమించామని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం 1951 నుండి జరిగిన ఏ జన గణనలోనూ, పూర్తిస్థాయిలో కుల గణన సర్వే జరగలేదని తెలిపారు. కుల గణన చేపట్టి 92 సంవత్సరాలు అయిందన్నారు. దీంతో జనాభా సాధారణ వృద్ధిరేటును ప్రాతిపదికగా తీసుకుని వివిధ కులాల జనాభాను లెక్కిస్తున్నారన్నారు. గణన వల్ల సామాజిక విద్య, ఆర్థిక స్థితి మ్యాప్ చేయడంలో సహాయపడుతుందని, సంక్షేమ చర్యల్లో పొరపాట్లను గుర్తించి వాటి కారణాలను విశ్లేషించి అవసరమైన పరిష్కార చర్యలను తీసుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందుకోసం గ్రామ సచివాలయ వ్యవస్థలను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయాల సెక్రటరీల ద్వారా కుల గణన చేపట్టి వారం రోజుల్లో పూర్తిచేయాలన్నారు.

సిఎం జగన్ ఎన్నికల హామీలు అమలు చేయాలని

మున్సిపల్ కార్మికుల వంటా-వార్పు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వంటా-వార్పు చేస్తున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

సిఎం జగన్ ఎన్నికల సమయంలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆప్కాస్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికులు వంటా వార్పు కార్యక్రమంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో సిఎం మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు. తన మేనిఫెస్టో బైబిల్, భగవద్గీత, ఖురాన్ కంటే గొప్పదని చెప్పిన ఆయన అందులో పేర్కొన్న సమాన పనికి సమాన వేతనం అమలు విషయంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. జగన్ ప్రభుత్వం 2019 ఎన్నికలకు ముందు అసెంబ్లీలోనూ, బయట మున్సిపల్ కార్మికులకు అనేక హామీలే చేశారు, అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అవుతున్నా ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆయన తెలిపారు. పిఆర్‌సి అమలులో అవుట్ సోర్సింగ్ కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలు చేయలేదని, రిస్క్ అలవెన్సు అమలు చేయలేదని, క్లాప్ ఆటోల డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. పై సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఈనెలాఖరులోగా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే నెల మొదటి వారంలో విజయవాడలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని, అవసరమైతే అన్ని సంఘాలను కలుపుకుని నిరవధిక సమ్మె చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.బాలరాజు అధ్యక్షత వహించారు. అనంతరం యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.సోమయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జాన్‌బాబు, ఏలూరు నగర అధ్యక్షులు లావేటి కృష్ణారావు, ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షులు వినుకొండ రమేష్, జె.ఎస్.నాగ్, నూజివీడు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోవింద, జయలక్ష్మి, జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, లక్ష్మణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ, జంగారెడ్డిగూడెం, నూజివీడు మున్సిపాలిటీలకు చెందిన మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్ వద్ద వంటావార్పు నిర్వహించి అక్కడే భోజనాలు చేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బంగారు వెంకటేశ్వరరావు,తానంకి జార్జి,అల్లం హనుమంతరావు, పి.నాగరాజు, గోపి, ఏసురత్నం, బండి రాజు, నారాయణ, పాప, మరియమ్మ, సత్యవతి, లక్ష్మి, నాగమణి, కాంతమ్మ, పద్మ, రజిని, భారతి, రాజేంద్రకుమార్. తులసి, లక్ష్మి నాయకత్వం వహించారు.

వణికిస్తున్న వాతావరణం

పంటను కాపాడుకునేందుకు అన్నదాత పాట్లు

ప్రజాశక్తి - ముదినేపల్లి

వరి పనలను సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న రైతులు

వాతావరణ మార్పులు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉండటంతో ఎక్కడ వర్షం పడుతుందోనని వరిరైతులు వణికిపోతున్నారు. ప్రస్తుతం మండలంలో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. చాలాచోట్ల కోసిన పైరు పనలపై ఉంది. ఈ తరుణంలో మంగళవారం అకస్మాత్తుగా వాతావరణంలో మార్పులొచ్చి మండలంలో అక్కడక్కడ చిరుజల్లులు పడటంతో అన్నదాతల కంగారుపడుతున్నారు. పంటను రక్షించుకునేందుకు నానాతంటాలు పడుతున్నారు. కోసిన పనలను సురక్షిత ప్రాంతాలకు చేర్చుతున్నారు. మండలంలో 15వేల ఎకరాల ఆయకట్టులో సార్వా వరిసాగు చేశారు. ముందుగా నాట్లు వేసిన వరిపైరు కోతలు జరుగుతున్నాయి. సూమారు రెండు వేల ఎకరాల్లో వరికోతలు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఈ పంటంతా పనల మీద ఉంది. సుమారు వెయ్యి ఎకరాల్లో యంత్రాలతో కోసిన పంటకు సంబంధించి ధాన్యపు రాశులు పొలాల్లో ఉన్నాయి. ధాన్యాన్ని అమ్ముకునేందుకు అరబెట్టిన రైతులు అనేక వ్యయప్రయాసాలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో వర్షం కురిస్తే వరి పనలు, ధాన్యం రాశులు తడిసి పాడైపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చిరుగుకోట, వడాలి, విశ్వనాద్రిపాలెం, పెదగొన్నూరు, కొరగుంటపాలెం, అల్లూరు, బొమ్మినంపాడు, రాజానగరం, ముదినేపల్లి తదితర గ్రామాల ఆయకట్టులో వందలాది ఎకరాల వరిపైరు పనలపై ఉంది. దీంతో రైతులు చేలల్లోని వరి పనలను, ధాన్యపు రాశులను ట్రాక్టర్లపై సురక్షిత ప్రాంతాలకు తరలించి వాటిపై పరదాలు కప్పి రక్షణ చర్యలు చేపడుతున్నారు.

'కరువు' బాధిత రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వర్షాభావంతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక పవర్‌పేటలోని అన్నే భవనంలో జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో మెట్ట ప్రాంత మండలాల్లో కరువు తీవ్రంగా ఉన్నా కరువు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించకపోవడం అన్యాయమన్నారు. వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టిన పెట్టుబడి కోల్పోయి అప్పులపాలై అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటల బీమా వర్తింపజేయాలని కోరారు. జిల్లాలో కరువు మండలాలు ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. తగినన్ని వాహనాలు ఏర్పాటు చేసి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు. లింగపాలెం, ముసునూరు, నూజివీడు తదితర మండలాల్లో మిర్చి పంటకు బొబ్బర తెగులు వచ్చి రైతులు నష్టపోయారని, జరిగిన నష్టాన్ని అంచనావేసి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. సిఎం జగన్ హామీ ప్రకారం చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరుగుతున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు గంటా పాపారావు, గుండపనేని సురేష్ పలువురు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో ప్రజల పొట్ట కొట్టొద్దు

కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలి

సిపిఎం డిమాండ్

నిరసన తెలుపుతున్న నాయకులు

ఏలూరు అర్బన్:కొల్లేరు ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఐదో కాంటూరు పరిధి దాటి పది కిలోమీటర్ల వరకూ పర్యావరణం పేరుతో 26 నిబంధనలను పెట్టి వేలాదిమంది ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని, దీని వల్ల ఆ ప్రాంతంలో ఉన్న దళితులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదారులు ఇతర పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. ఈ మేరకు సిపిఎం నాయకులు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తొలుత కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎ.రవి మాట్లాడుతూ 2006లో అప్పటి ప్రభుత్వాలు కొల్లేరు ఆపరేషన్ పేరుతో జిరాయితీ, సొసైటీ చెరువులను నాడు ధ్వంసం చేసి కొల్లేరు ప్రజలను అనాధలను చేశారన్నారు. నేడు మళ్లీ పర్యావరణ సున్నితప్రదేశం పేరుతో ఐదో కాంటూరు పైన ఉన్న 89 గ్రామాల ప్రజల కొంప కొల్లేరు చేసే ఈ నిర్ణయాన్ని అమలు చేయాలనీ చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొల్లేరు ప్రాంతంలో పేదలు, దళితులు ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారని, ప్రభుత్వం ఈ నిర్ణయం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా ప్రజలకు అవగాహన కల్పించకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలు నష్టపోతారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కంటే పక్షులకే ఎక్కువ ప్రాధాన్యతివ్వడం దుర్మార్గమన్నారు. ప్రజలకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, కేంద్ర ప్రభుత్వం వాస్తవ విషయాలను చెప్పి ప్రజాభిప్రాయం సేకరించేబదులు కేవలం మండల కేంద్రాల్లో కొద్దిమందితో అభిప్రాయ సేకరణ చేపట్టి ప్రజలకు వ్యతిరేకమైన అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం సరికాదన్నారు. కొల్లేరు కాలుష్యాన్ని నివారించడం కోసం గతంలో చేసిన నిర్ణయాలు అమలు కాలేదన్నారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని డిమాండ్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ కోసం కొల్లేరు చుట్టుపక్కల ఫ్యాక్టరీల నుండి వస్తున్న మురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపాదిత రెగ్యులేటర్లు నిర్మించాలన్నారు. కొల్లేరులో ఉన్న 22వేల ఎకరాలు ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని కోరారు. ఈ ప్రాంతంలో చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాల వాడకాన్ని ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు అదనంగా ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి.కిషోర్, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులతో బొరగం ఫౌండేషన్ ఛైర్మన్ దుర్గాప్రసాద్

గిరిజన విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని మడకంవారిగూడెంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మంగళవారం బొరగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ ఛైర్మన్ బొరగం దుర్గాప్రసాద్ తెలిపారు. ఫౌండేషన్ అధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇటీవల కాలంలో విద్యార్థులకు, గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు, వాలీబాల్ కిట్లు, క్రికెట్ బ్యాట్లు తదితర సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధా, ధర్మరాజు, పి.రమేష్, మహారాజ్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చింతలపూడి: యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడి పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో శ్రీనివాసరావు అధ్యక్షతన చింతలపూడి నూతన యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మండల యుటిఎఫ్ గౌరవాధ్యక్షులుగా వి.హేమల నాయక్, అధ్యక్షులుగా కె.దామోదర్, సహధ్యక్షులుగా కె.చెంచెం రాజు, ఎ.వాణి, ప్రధాన కార్యదర్శిగా కె.బుచ్చిబాబు, కోశాధికారిగా ఎన్.ప్రేమ్ కుమార్, 10 మంది కార్యదర్శులు, ముగ్గురు ఆడిట్ కమిటీ, 9 మంది జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారులుగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రవికుమర్, ఎస్‌కె.ముస్తఫాలి, పి.శ్రీనివాసరావు, పరిశీలకులుగా టి.ప్రసాద్, మోహనరావు వ్యవహరించారు.

రూ.40 లక్షలతో సచివాలయ భవనం ప్రారంభం

కొయ్యలగూడెం: మండలంలోని బయ్యనగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం-2ను ఎంఎల్ఎ తెల్లం బాలరాజు ప్రారంభించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి గంగరాజు ఆధ్వర్యంలో రూ.40 లక్షలతో భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ కోసం సచివాలయాలను నిర్మించామన్నారు. తద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని తెలిపారు.

టిడిపి సీనియర్ నేత కోటేశ్వరరావు మృతి

చాట్రాయి: మండలంలోని జనార్ధనవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పసుపులేటి కోటేశ్వరరావు(65) మంగళవారం మృతి చెందాడు. కొంతకాలం నుంచి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మరణించిన కోటేశ్వరరావు టిడిపి ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అదే పార్టీలో కొనసాగుతూ, పార్టీ నియమాలకు కట్టుబడి పనిచేస్తూ మంచి నాయకుడిగా మండలంలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న నూజివీడు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్రబోయిన వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయనకి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

భీమడోలు: భీమడోలు శాఖ గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు ముగిసాయి. గ్రంథ పాలకులు కె.శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు టివి.ఉమామహేశ్వరరావు, సామాజిక కార్యకర్త మండే సుధాకర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను, వివిధ అంశాలలో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా 130 మంది విద్యార్థులు విజేతలుగా గుర్తింపు పొందారు. ఈక్రమంలో మంగళవారం భీమడోలు సంతపేటలోని ఒక వేదిక వద్ద గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కవి, విద్యావేత్త జె.సాయి రామ్‌ను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ, గ్రంథ పాలకులు సంయుక్తంగా సన్మానించారు. ముఖ్య అతిథులు భీమడోలు జెడ్‌పిటిసి తుమ్మగుంట భవాని రంగా, ఎఎంసి ఛైర్‌పర్సన్ ఇంజేటి నీలిమ గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

ముసునూరు: ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షాలకు దెబ్బతినడంతో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని, వారికి సహాయ సహకారాలు అందజేయాలని టిడిపి తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు కోరారు. మంగళవారం మండల కేంద్రమైన ముసునూరు వ్యవసాయ కార్యాలయంలో రైతులతో కలిసి ఎడి విహెచ్ఎకి వినతిని అందజేశారు.

మత్స్యకారులకు ఘన సన్మానం

కలిదిండి : ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చిన తాడినాడలో టిడిపి ఆధ్వర్యంలో మత్స్య కారులను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారులను చిన్న చూపు చూస్తోందని, 217 జిఒను వెంటనే రద్దు చేసి మత్స్య కారులను ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు సొర్రా అరవింద్, ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు సంఘాని గంగాధర్ అన్నారు. మాజీ ఎఎంసి ఛైర్మన్ నంబూరి వెంకట రామ రాజు, మోకా వెంకటేశ్వరరావు, చేబ్రోలు శ్రీనివాస్, పరస మురళీ, సింగిడిమిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం పంపిణీ

జంగారెడ్డిగూడెం: స్థానిక శ్రీనివాసపురం రోడ్డులో గుడిసెలలో నివసిస్తున్న పేదలకు ది కాలేజ్ అఫ్ బైబిల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను అందజేశారు. మంగళవారం సుందరరావు 74 జన్మదినం పురస్కరించుకుని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయకుమారి, కరెస్పాండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

సిఆర్ఆర్ అధ్యాపకునికి డాక్టరేట్

ఏలూరు అర్బన్: సర్ సిఆర్ రెడ్డి అటానమస్ కళాశాల జంతుశాస్త్ర విభాగంలో గత దశాబ్ధ కాలంగా అధ్యాపకులుగా పనిచేస్తున్న మరీదు నవీన్ కుమార్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఏలూరు సమీపంలోని 'కొల్లేరు నీటిలో, మట్టిలో, కొరమేను చేపలో భారలోహాల కాలుష్య తీవ్రత, దాని పర్యవసానాలపై శాస్త్రీయమైన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మంగళవారం ఎం.నవీన్ కుమార్ ను అభినందించి సన్మానించారు.

నేరాలు - ఘోరాలు

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరు మృతి

జీలుగుమిల్లి: రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని దర్భగూడెం సచివాలయం సమీపంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. దర్భగూడెం గ్రామానికి చెందిన విస్సంపల్లి వీరయ్య, జాల సత్యం అనే ఇద్దరు వ్యక్తులు పొలం నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా తెలంగాణ రాష్ట్రం నుంచి జంగారెడ్డిగూడెం వైపుకు వస్తున్న దుర్గ ప్రసాద్ ద్వి చక్ర వాహనం వీరి వాహనాన్ని ఢీ కొనడంతో వీరయ్య(50) తీవ్ర గాయాలతో మార్గమధ్యలో చనిపోగా, మిగిలిన ఇద్దరికీ గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యక్తికి తీవ్ర గాయాలు

నూజివీడు రూరల్: పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో భవన నిర్మాణంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రి చంటి ప్రమాదవశాత్తు మంగళవారం రెండంతస్తుల పైనుంచి పడిపోయాడు. ఈ ప్రమాదంలో మేస్త్రి చంటికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం మేస్త్రిని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. ఈ ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నాటుసారా పట్టివేత

జీలుగుమిల్లి: అక్రమంగా నాటుసారా తరలిస్తున్న బుద్ద సోమరాజుపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కె.నాగేశ్వరావు తెలిపారు. మంగళవారం జీలుగుమిల్లి మండలంలోని కామయ్యపాలెం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు.

ఆలయంలో హుండీ నగదు చోరీ

భీమడోలు: పొలసానిపల్లి గ్రామంలోని అతి పురాతన దేవాలయం శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దొంగలు పడ్డారు. హుండీ తలుపులు బద్దలు కొట్టి గత పది నెలల కాలంగా హుండీలో ఉన్న ఆదాయాన్ని దోచుకున్నారు. ఆలయంలో అమర్చిన సీసీ కెమెరాలు ఆధారంగా ఇద్దరు వ్యక్తులు దీనిలో పాల్గొన్నట్లు గుర్తించారు. హుండీ చోరీ విషయాన్ని అర్చకులు భాస్కర్, ఆలయ ఇఒ రాధా దృష్టికి తెచ్చారు. భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన భీమడోలు ఎస్ఐ చావా సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రహదారిపై ఇళ్ల సామగ్రి తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ముదినేపల్లి: ముదినేపల్లిలోని పలు రహదారులపై కొంతమంది వ్యక్తులు ఇళ్ల నిర్మాణ సామగ్రిని నిల్వ చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారు. ఈనెల 19వ తేది ఆదివారం ప్రజాశక్తిలో రహదారులపై ఇళ్ల సామాగ్రి నిల్వలు పట్టించుకోని అధికారులు అనే శీర్షికతో వార్త వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈవార్తకు స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి వై.శ్యాంసుందర్ బంటుమిల్లి రోడ్డులోని రాము షెడ్డు వద్ద రహదారిపై దట్టంగా నిల్వ చేసిన కంకర, చెత్త, చెదారాలను మంగళవారం జెసిబితో రోడ్డుపై నుంచి తొలగించారు.

24 నుంచి అంతర్ కళాశాలల ఆటల పోటీలు

ఏలూరు అర్బన్: స్థానిక సర్ సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 24వ తేది నుంచి 26వ తేదీ వరకు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం కాకినాడ పరిధిలోని కళాశాలల మధ్య అంతర్ కళాశాలల ఆటల పోటీలు, విశ్వ విద్యాలయ జట్టుల ఎంపిక జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో వివిధ కళాశాలల నుంచి 1,053 మంది విద్యార్థులు, 359 మంది విద్యార్థినులు పాల్గొంటున్నారన్నారు.

కోరగుంటపాలెంలో 'వై ఎపి నీడ్స్ జగన్'

ముదినేపల్లి: కోరగుంటపాలెంలో మంగళవారం వైసిపి శ్రేణులు 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొట్రూ ఏసుబాబు, సర్పంచి పేరే రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ముసునూరు విద్యార్థుల ఎంపిక

ముసునూరు: విజయవాడలోని ఐజిఎంసి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ క్రీడా విభాగంలో ముసునూరు హైస్కూల్ నుంచి పి.ఐశ్వర్య అండర్-14 విభాగంలో, ఎం.సంతోష్ కుమార్ అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎ.సునీల పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అందరూ కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

చంద్రబాబుకు బెయిల్‌పై హర్షం

ప్రజాశక్తి - పోలవరం

చంద్రబాబు నాయుడు రెగ్యులర్ బెయిల్‌పై విడుదలవ్వడం పట్ల మంగళవారం మండల టిడిపి, జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బొడ్డుకృష్ణ, సీనియర్ నాయకులు కుంచే దొరబాబు, మాజీ మండల అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - పోలవరం

మండల కేంద్రంలో వారపు సంత సందర్భంగా కోట రామచంద్రపురం ఐటిడిఎ వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకం వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి శివ నాగమణి, సుబ్బలక్ష్మి, పోసమ్మ, ప్రశాంతి, రామలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

చిరుజల్లులకు రైతుల ఆందోళన

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలో మంగళవారం ఉదయం కురిసిన చిరుజల్లులు రైతులను ఆందోళనకు గురి చేశాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 1,700 ఎకరాల విస్తీర్ణంలో పండిన ధాన్యాన్ని ఆరుదల కోసం రోడ్లపై ఆరబెట్టారు. ఉదయం చిరుజల్లులు కురవడంతో వాటిని భద్రపరిచే ప్రయత్నంలో రైతులు తలమునకలయ్యారు. ఈ విషయాలపై భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ వాతావరణం అనుకూలంగా లేని నేపథ్యంలో కోతల కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు వాయిదా వేయాలని రైతులకు సూచించారు.

భవనాలు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - చాట్రాయి

గ్రామాల్లో ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయమని అధికారులను నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. మంగళవారం ఉదయం మండలంలోని పోలవరం సచివాలయాన్ని, చాట్రాయి సచివాలయాన్ని, జనార్ధనవరం, ఆరుగొలనుపేట నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయాలను ఆయన సందర్శించి పరిశీలించారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : ఎంఎల్ఎ

ఏలూరు టౌన్: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంఎల్ఎ ఆళ్లనాని అధికారులను ఆదేశించారు. స్థానిక 12వ డివిజన్‌లో ఇటీవల నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై ఆయన అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ డివిజన్ పరిధిలో సుమారు రూ.80 లక్షల విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటకృష్ణ, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్ బాబు, కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో శనివారపుపేట విద్యార్థుల ప్రతిభ

ఏలూరు: కృష్ణాజిల్లా గ్రంథాలయ సమితి వారు విజయవాడలో నిర్వహించిన నేషనల్ లైబ్రెరీ వీక్ ఉత్సవాల్లో చిత్రలేఖనం పోటీల్లో శనివారపు పేట విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శనివారపు పేట జెడ్‌పిహెచ్ ఆరవ తరగతి విద్యార్థిని సిహెచ్.వైష్ణవి టాప్ 5లో నిలిచి జూనియర్స్ విభాగంలో బహుమతి సాధించింది. ఎమ్.లిఖితరాణి 6వ తరగతి, బి.ప్రణవి 6వ తరగతి, డి.సహనవి 6వ తరగతి, సిహెచ్.యతిక్రమీ 7వ తరగతి, ఎస్.రుద్రసాయి నాయుడు 7వ తరగతి, కె.హర్ష 7వ తరగతులకు చెందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టిజె.పూర్ణమ్మ ద్వారా విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రకాష్‌రావు, ఫస్ట్ అసిస్టెంట్ కె.రాజ్‌కుమార్, పాఠశాల పేరెంట్స్ కమిటీ, అభివృద్ధి కమిటీ, పాఠశాల ఉద్యోగ సిబ్బంది, చిత్రలేఖనం ఉపాధ్యాయుడు ఎమ్‌డీ.ఇర్షాద్ అహ్మద్‌ను, విజేతలను అభినందించారు.

త్వరలో సచివాలయ సిబ్బందికి శిక్షణ

జీలుగుమిల్లి: మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు త్వరలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు రూరల్ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ జి.రమణ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణా తరగతులకు సంబంధించి హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ నెలలో సచివాలయల పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు అడ్మినిస్ట్రేషన్ అధికారిణి మంగతాయారు, వెలుగు సిసిలు ఉన్నారు.

ప్రతి పేదవాడికీ పథకాల లబ్ధి

ముసునూరు : నవరత్నాల పేరిట ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న పలు కార్యక్రమాలు చేపడుతున్నారని జెడ్‌పిటిసి వరికూటి ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయనలు పేర్కొన్నారు.

మార్క్‌లిస్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, వీరవాసరం డోర్ నెం. 13-8, సంతమార్కెట్ వీధి చెందిన పాలా దివ్య, D/o. పాల పెద్దిరాజు (లేటు) అను నా యొక్క 10th మార్క్ లిస్ట్ పోయినది. నా స్వగ్రామం అయిన వీరవాసరం నుండి జిరాక్స్ సెంటర్‌కి జిరాక్స్ తీయించుకొను నిమిత్తం ది. 01-11-2023వ తేదీన మార్గ మధ్యమున పడిపోయినది. మార్క్ లిస్ట్ నెం. **LL0162277.** దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పాల దివ్య
D/o. పెల పెద్దిరాజు (లేటు)
డో.నెం. 13-18, సంత మార్కెట్ వీధి
వీరవాసరం, పశ్చిమగోదావరి జిల్లా
సెల్: 9347893663

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒ.యస్. నెం. 31/2015

Between:
శ్రీ మాదాల ఉదయ్ కిరణ్ **-వాది**
AND
శ్రీమతి దండమూడి అనురాధ వగైరా **-ప్రతివాదులు**

To:
3వ ప్రతివాది: శ్రీమతి కాకర్ల విజయలక్ష్మి, భర్త: లేటు నరసింహమూర్తి, కాలేజ్ రోడ్, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావాలో దావా సంగతులు తెలియజేయు నిమిత్తం 3వ ప్రతివాదికి శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు దావా సమన్లు పంపినప్పటికి సదరు 3వ ప్రతివాది బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా దావా సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు దావాలో మీకు ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 21-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆత్మూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
కొవ్వూరు — కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
ది.20-11-2023 — సెల్: 9849847197

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 55/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల వెంకటలక్ష్మి అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల వెంకటలక్ష్మి, W/o. వర్ధనరావు, డో.నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డో.నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 72/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల సుశీల అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల సుశీల, W/o. రాజేశ్వరరావు, డో.నెం. 4-85, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాజేశ్వరరావు, S/o. వెంకటరత్నం, డో.నెం. 4-85, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 205/2021

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ **...వాది**
అండ్
మీసరపు రవి అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-2: రాయి శ్రీను, S/o. సాహెబ్, డో.నెం. 23-2-3, 10వ వార్డు, ఎంబేరియన్ పేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 54/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల సావిత్రి అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల సావిత్రి, W/o. లక్ష్మణ, డో.నెం. 4-115, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, డో.నెం. 4-115, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 98/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల గాయత్రి అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల గాయత్రి, W/o. రాము, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. .... 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 125/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల కేదారేశ్వరి అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల కేదారేశ్వరి, W/o. ఎర్రయ్య, డో.నెం. 4-125, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల ఎర్రయ్య, S/o. సూరన్న, డో.నెం. 4-125, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 73/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల గాయత్రి అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల గాయత్రి, W/o. రాము, డో.నెం. 4-120, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. మోహనరావు, డో.నెం. 4-120, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 91/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల ఉమాదేవి అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల ఉమాదేవి, W/o. వెంకటరత్నం, డో.నెం. 2-22, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 61/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల ప్రసాద్ అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల ప్రసాదు, S/o. వెంకటరత్నం, డో.నెం. 5-114, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సత్యవతి, W/o. ప్రసాదు, డో.నెం. 5-114, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 126/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **...వాది**
అండ్
వేముల సీత అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల సీత, W/o. నారాయణ, డో.నెం. 4-120, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల లక్ష్మణరావు, S/o. మోహనరావు, డో.నెం. 2-11/ఎ, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 172/2019

బిట్వీన్:
విజయ బ్యాంకు, నరసాపురం బ్రాంచి ప్రస్తుతం బ్యాంకు ఆఫ్ బరోడా, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ **...వాది**
అండ్
పాలపర్తి రాజుకుమార్ అండ్ అనదర్ **...ప్రతివాది/ ప్రతివాదులు**

సమన్స్ టు:
మాదేటి నర్సింహస్వామి, S/o. రామాంజనేయ దాసు, డో.నెం. 4-118, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 — ఫోన్ నెం.08814-274628